గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఆర్.సుభాష్ రెడ్డి

**మరియు**

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఎ.శంకర్ నారాయణ

**ఫ్యామిలి కోర్టు అప్పీలు నెం.168/2015**

**తీర్పు:**( గౌరవ న్యాయమూర్తి ఆర్. సుభాష్ రెడ్డి గారిచే వెలువరించబడెను )

హిందూ వివాహ చట్టం, 1955లోని సెక్షన్ 13(1)(ఐబి) ప్రకారం విడాకులు కోరుతూ ప్రతివాది-భర్త దాఖలు చేసిన పిటిషన్,ఓ.పి.నంబరు.59/2007ను 07-08-2013న అనుమతిస్తూ గుడివాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వెలువరించిన ఉత్తర్వులను సవాలు చేస్తూ కుటుంబ న్యాయస్థానం చట్టం 1948లోని సెక్షన్ 19 కింద ఈ అప్పీలు దాఖలైంది.

పైన చెప్పబడిన ఓ.పి.లో ప్రతివాది-భర్త వివరాల ప్రకారం. అతని వివాహము అప్పీలుదారు -భార్యతో 07-03-1996న ద్వారకా తిరుమలలో హిందూ మత ఆచారాలు, సంప్రదాయాల ప్రకారం జరిగింది. వివాహము జరిగిన వెంటనే, వాళ్లు యెదుల మాదలి గ్రామంలో కాపురం పెట్టారు. ప్రతివాది ఇంకా ఏమని వివరించడంటే అతనితో కాపురం చేయడం అప్పీలుదారుని కి మొదట్నుంచి ఇష్టం లేదని ఆ సంగతి అతనికి స్వయంగా ఆమె చెప్పిందని, పైగా తనతో కలవడానికి కూడా ఆమె నిరాకరించింది. ఈ నేపథ్యంలో అప్పీలుదారు కారణమేమీ లేకుండా జనవరి 2003న ఇంట్లో నుంచి వెళ్లిపోయి వేరుగా వుంటోందని, రమ్మనమని అతను ఎక్కువసార్లు బతిమాలినప్పటికి ఫలితం లేకపోయింది. పైన పేర్కొన్నబడిన ఓ.పి. తనను భార్య విడిచిపెట్టిందన్న కారణం మీద విడాకులు మంజూరీ కోసం దాఖలు చేశాడు.

ఓ.పి.లో ప్రతివాది–భర్త వివరించిన అంశాలను వ్యతిరేకిస్తూ అప్పీలుదారు –భార్య కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. అప్పీలుదారు కౌంటర్ అఫిడవిట్లో వివరించిన కథనం ప్రకారం. పెళ్లైన మూడు నెలల తర్వాత ఆయన తల్లిదండ్రులకు సహాయ మందించడానికి ప్రతివాది తన వద్దనున్న 7,8 తులాల బంగారు నగలను తీసుకు వెళ్లి అమ్మేసినప్పటి నుంచి సమస్యలు మొదలయ్యాయని పేర్కొనేను. తన బంగారు నగలను తెచ్చి ఇవ్వవలసిందిగా ప్రతివాదిని కోరడంతో అతను తనను మానసికంగా, శారీరకంగా వేధించేవాడు. తన కౌంటర్ అఫిడవిట్లో అప్పీలుదారు ఇంకా ఏమని వివరించిదంటే, ఏదుల మాదాలి గ్రామంలో కాపురం పెట్టిన ఆరు నెలల తర్వాత తాము ఖమ్మంలోని మదిరకు వెళ్లి పోయామని, అక్కడ మూడు సంవత్సరాలు నివాసం ఉన్నామని, ఆ సమయంలో కూడా తను అతని వల్ల తీవ్ర వివక్ష, అవమానాలు ఎదుర్కోవాల్సి వచ్చిందని, ఆ తర్వాత తాము తమ కాపురాన్ని గుడివాడకు మార్చామని, అక్కడ ప్రతివాది, తండ్రి సహకారంతో కూల్ డ్రింక్స్– సహిత –పాన్ షాపు నిర్వహిస్తున్నాడని, ఆ వ్యాపారంలో గడించిన లాభాలతో అతను రూ.60,000/– ఖరీదైన వ్యాన్ కొన్నాడు. దాని రిపేర్ కోసం అతను ఇంకా తన తల్లికి చెందిన 4½ తులాల బంగారు నగలను త్వరలో తెచ్చిస్తానని హామీ ఇస్తూ తీసుకువెళ్ళాడని, వాటిని అతను తెచ్చి ఇవ్వకపోగా తనని ఇంకా చిత్రహింసలకు గురిచేశాడు.

కుటుంబ న్యాయస్థానంలో, ప్రతివాది తరపున సాక్షులుగా పి.డబ్ల్యూ.1 మరియు 2 వాంగ్మూలాలు నమోదయ్యాయి మరియు ఎగ్జిబిట్స్ పి1. నుంచి పి.4 వరకు మార్క్ చేయడం జరిగింది. అప్పీలుదారు తరపున ఆర్.డబ్ల్యు.1వాంగ్మూలం నమోదు చేశారు కానీ పత్రాలేవీ మార్క్ చేయబడలేదు.

కుటుంబ న్యాయస్థానం మౌఖిక మరియు లిఖిత సాక్ష్యాలను పరిశీలించిన మీదట, ప్రధానంగా అప్పీలుదారు క్రాస్ ఎగ్జామినేషన్ (అడ్డు సవాలు) ఆధారంగా చేసుకుని ఆమె

ప్రతివాదిని వదిలి వెళ్లి పోయిందని ఇంకా మధ్య వర్తిత్వం ద్వారా పరిష్కరించడానికి వీలుగా ఎలాంటి ప్రయత్నం చేయలేదన్న ఆరోపణల ఆధారంగా నిర్ణయాన్ని నమోదు చేయడం జరిగింధి. అప్పీలుదారు ప్రతివాదితో కలసి ఉండడానికి నిరాకరించిందన్న నిర్ణయాన్ని నమోదు చేస్తూ అతని నుంచి దూరంగా జీవనం గడుపుతోందన్న విషయం ఆధారంగా అప్పీలుదారు మరియు ప్రతివాదుల వివాహాన్ని రద్దు చేస్తూ విడాకుల డిక్రీని మంజూరు చేసింది.

ఈ అప్పీలులో కూడా, అప్పీలుదారు తరపున విద్యావంతుడైన న్యాయవాది వాదనలు వినిపిస్తూ ప్రతివాదితో కలసి ఉండడానికి అప్పీలుదారు ఇష్టపడటం లేదని, అయితే ఆమెకి మనోవర్తి చెల్లించేలా ఆదేశించాలంటూ అభ్యర్థిస్తోందని నిష్పక్షపాతంగా తెలిపాడు.

కాకపోతే, ప్రతివాది తరపున విద్యావంతుడైన న్యాయవాది పైన ఉదహరించిన ఓ.పి.లో ఐ.ఏ.నంబరు.1985/2012లో 07-08-2013న వెలువరించిన ఉత్తర్వుల కాపీని దాఖలు చేశాడు. దాన్ని పరిశీలించిన మీదట, అదే రోజు, ఓ.పి.లో ఉత్తర్వులు వెలువడిన రోజు, అప్పీలుదారు-భార్య దాఖలు చేసిన పైన పేర్కొనబడిన ఐ.ఏ.ను అనుమతిస్తూ అప్పీలుదారుకి శాశ్వత మనోవర్తి కింద రూ.1,00,000/- మంజూరు చేస్తూ వేరే ఉత్తర్వులు జారీ అయ్యాయి.

అప్పీలుదారు తరపున విద్యావంతుడైన న్యాయవాది మనోవర్తి కింద అప్పీలుదారు మరింత మొత్తానికి అర్హురాలని కోర్టుకు నివేదించాడు. అయితే కోర్టు రికార్డులో ప్రతివాది ఆదాయానికి సంబంధించి ఎటువంటి సాక్ష్యం నమోదు కాకపోవడంతో జోక్యం చేసుకునేందుకు ఎటువంటి ప్రాతిపదిక కనిపించలేదు. మరియు అప్పీలుదారు ప్రతివాదితో కలసి ఉండటానికి సమ్మతించకపోవడం ఇంకా అతన్ని 2003 సంవత్సరంలోనే, వదిలేయడంతో దిగువ కోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవాల్సిన ప్రత్యేకత ఏమీ లేదు.

తదనుసారం, ఈ అప్పీలు కొట్టివేస్తున్నాము.ఈ అప్పీల్ లో పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏదైనా ఉంటే, అవి ముగించబడెను. ఖర్చుల గూర్చి ఉత్తర్వులు లేవు.

న్యాయమూర్తి ఆర్.సుభాష్ రెడ్డి

న్యాయమూర్తి ఎ.శంకర్ నారాయణ

08,జూలై,2015